అవహేళన

"అదిగో! ఆ వృక్షాగ్రంమీది పక్షి శిరస్సు నీకు స్పష్టంగా ప్రత్యక్షమయిందా?"

"అయింది."

"పరిసరంలో ఉన్న మేమంతా నీకు స్పష్టంగా కనిపిస్తున్నామా?"

"ఆఁ స్పష్టంగా కనిపిస్తున్నారు!"

"ఇంకా ఆ చెట్టుమీదిశాఖోపశాఖలన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయా?"

ధర్మరాజు 'ఔ'నన్నట్టు తల ఊగించాడు. ద్రోణాచార్యుడు పక్కుమని నవ్వాడు:

"ధర్మరాజా! ఇక ఈ లక్ష్యభేదనం నీవల్ల అయ్యేపనిగాదు! నీవిక తొలగిపో!" అని ఆజ్ఞాపించాడు

ధర్మరాజు వెంటనే తనవింట సంధించిన బాణం ఉపసంహరించి వేసి తిరిగీ అది తన అమ్ములపొదిలో పెట్టుకొన్నాడు. తల వంచుకొని పక్కకు తొలిగిపోయి నిలుచున్నాడు. అవిధంగా, ఆచార్యుడు హఠాత్తుగా తొలగిపొమ్మనడానికి కారణమేమీ అతనికి బోధపడలేదు. ధర్మరాజలాగే నిర్ఘాంతపోయి నిలుచున్నాడు.

ఆనాటి ప్రాతఃకాలవేళ కౌరవపాండవ కుమారుల అస్త్రవిద్యా కౌశల పరీక్ష జరుగుతూంది. ద్రోణాచార్యుడు తన శిష్యగణం లక్ష్యశుద్ధి కౌశలం పరీక్షించే అభిలాషతో వారినందరినీ అక్కడ సమావేశపరిచాడు. కౌరవ పాండవ కుమారులందరు బారులు దీర్చి నిలుచున్నారు. విల్లమ్ములు చేతిధరించి ఆచార్యుని అనుమతి కోసం నిరీక్షిస్తున్నారు. భీష్మాచార్యాది కురువృద్ధులంతా అనతిదూరంలోనే తమ తమ సుఖాసనాలపై సమాసీనులై ఏకాగ్రదృష్టితో ఆ కౌశల పరీక్షా వ్యవహారమంతా చూచి ఆనందిస్తున్నారు

ద్రోణాచార్యుడు రాజశిల్పులచేత ఒక కృత్రిమ పక్షిశిల్పం తయారుచేయించాడు. అది వారి కనతిదూరంలో ఉన్న వటవృక్షం చిట్టచివరి కొమ్మమీద ప్రతిష్ఠించాడు. ఆచార్యుడు తనశిష్యుల కాపక్షిశిరస్సు నిర్దేశించి చూపించి ఏవేవో ప్రశ్నలడుగుతున్నాడు. వారి సమాధానాలు విని, 'ఇక ఇది నీవల్లగాదు, నీవు తొలగిపో!' అని ఆజ్ఞాపిస్తున్నాడు. అంతేగాని వింట సంధించిన బాణంతో ఆ పక్షిశిరస్సు ఖండించి వెయ్యవలసినదని ఆజ్ఞాపించడంలేదు. అలాగ ధర్మరాజు, భీముడు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు మొదలైనవారెందరో ద్రోణాచార్యుని ప్రశ్నలకు సరియైన ప్రత్యుత్తరాలివ్వలేక తలలు వంచుకొని పక్కపక్కలకు తొలగిపోయి నిలుచున్నారు అంతలో అర్జునునివంతు వచ్చింది. ఆచార్యుడతన్ని కూడా పరీక్షించాడు:

"నీ కాపక్షిశిరస్సు స్పష్టంగా కనిపించిందా?"

అర్జునుడు తన ఏకాగ్రదృష్టి మరల్చకుండా 'ఔ'నని సమాధానం చెప్పాడు. ఆచార్యుడు మళ్ళీ ప్రశ్నించాడు:

ప్రాచీన గాథాలహరి

"ఇంకా మిగిలిన మేమంతా కనిపిస్తున్నామా?"

"లేదు."

"ఇంకా ఆ చెట్టుమీది శాఖోపశాఖలు?"

"ఏమీ కనిపించడం లేదు! ఆ పక్షిశిరస్సొక్కటే కనిపిస్తూంది."

"అయితే వెంటనే బాణం ప్రయోగించు!" అన్నాడాచార్యుడు.

అర్జునుడు వెంటనే బాణం ప్రయోగించాడు. ఉత్తరక్షణంలో ఆ కృత్రిమపక్షి శిరస్సు తెగి నేలమీద పడిపోయింది. వెనువెంటనే ఆ మహాసదస్సులో అంతటా సాధువాదాలు చెలరేగి మిన్నుముట్టాయి

ద్రోణాచార్యుడపార వాత్సల్యంతో అర్జునుణ్ణి గాఢంగా కౌగలించుకొన్నాడు. అతని శిరస్సు మూర్కొన్నాడు. ఆచార్యుని ఆనందబాష్పాలతో అర్జునుని శిరస్సు ఆర్ద్రమైపోయింది.

పి. గణపతిశాస్త్రి

కొంతకాలానికి పూర్వం ద్రోణాచార్యుడు హస్తినాపురానికి రాగానే భీష్ముడతని విచిత్ర చరిత్ర అంతా సమగ్రంగా విని ఎంతో సంతోషించి కౌరవ పాండవ కుమారులందరికీ ధనుర్వేదం సాంగోపాంగంగా బోధించవలసిందని ప్రార్థించాడు.

ద్రోణాచార్యుడు ధనుర్వేదం ఉపదేశించే ప్రారంభంలోనే వారందరినీ ప్రశ్నించాడు:

"ధనుర్వేదం అభ్యసించిన అనంతరం నా అభీష్టం నెరవేర్పగలవారు మీలో ఎవరైనా ఉన్నారా?"

ఆ ప్రశ్నవిని కౌరవ పాండవకుమారులందరు నిరుత్తరులై నిలబడ్డారు. అర్జునుడొక్కడే ధైర్యంగా ముందుకు వచ్చి నిలుచున్నాడు:

"మీ అభీష్టమేదైనా సరే! నేనవశ్యంఅది నెరవేర్పగలను!"

అతడు తనచిరకాల మనోరథం నెరవేర్పగలడని ఆచార్యుడానాడే అనుకొన్నాడు

ఈనాడవలీలగా పక్షిశిరస్సు ఖండించి వెయ్యడంతో ఆచార్యునికి మరింత ధైర్యం కలిగింది కౌరవ పాండవులందరిలోను అర్జునుడొక్కడే ధనుర్వేదం అంతా సాంగోపాంగంగా క్షుణ్ణంగా అభ్యసించినవాడు. అతని శ్రద్ధాభక్తుల కానందించి ఆచార్యుడతని కెన్నెన్నో మహాస్త్ర ప్రయోగోపసంహారాలుపదేశించాడు.

౨

అస్త్రవిద్యా పరీక్ష ముగిసిన క్షణంనించీ అర్జునుడాచార్యుని కత్యంతాప్తుడైన అంతేవాసి అయినాడు. ఆనాటినించీ ఆచార్యుని దగ్గర ఎన్నెన్నో ధనుర్వేద రహస్యాలవగాహన చేసుకొన్నాడు.

క్రమంగా కౌరవ పాండవకుమారుల ధనుర్విద్యాభ్యాసం సమాప్తమైపోయింది. వారందరు ఆచార్యునికి గురుదక్షిణ సమర్పించే సమయం ఆసన్నమయింది. వారిలో కొందరాచార్యునికి వేలకొలది ఆలమందలు గురుదక్షిణగా సమర్పింపవలెనని అనుకొన్నారు.

కాని ఆచార్యుడలాంటి గురుదక్షిణ లేవీ

★ అవహేళన ★

స్వీకరించలేదు. కౌరవ పాండవ కుమారు లందరికేసి పరిశీలనగా చూసి తనమనోరథం వారి కెరిగించాడు:

"పాంచాలధీశ్వరుడు ద్రుపదరాజు ఐశ్వర్య దురహంకారంతో కన్నూమిన్నూ కానకుండా సంచరిస్తున్నాడు. మీలో ఎవరైనాసరే! అతన్ని పెడరెక్కలు విరిచి కట్టి నాయెదట నిలబెట్టగలరా? ఇదే నేను మీవల్ల కోరుకునే గురుదక్షిణ."

ఆచార్యుని అభీష్టం విని కౌరవ పాండవ కుమారులు క్షణకాలం నిర్ఘాంత పోయారు. వెంటనే ద్రుపదుణ్ని బంధించి తీసుకురావాలనే దృఢ నిశ్చయంతో సైన్యాలతో సహా పాంచాల రాజ్యానికి బయలుదేరి వెళ్ళిపోయారు. అయితే వారెవరికీ ఆచార్యు డావిధంగా ప్రార్థించడానికి హేతువేమో తెలియలేదు.

కౌరవులంతా ముమ్ముందుగా పాంచాల రాజధానీ నగరం కాంపిల్యపురంమీదికి దండెత్తి వెళ్ళిపోయారు. వారి వెంట వెంటనే పాండవులు, ద్రోణాచార్యుడు బయలుదేరి వెళ్లారు.

ద్రుపదుణ్ణి జయించడం మాటలతో పనిగాదని అర్జును డెరుగును. అయినా కౌరవ కుమారుల శౌర్యం పరిశీలించ వలెననే కౌతూహలంతో అతడలాగే ఆచార్యుని సన్నిధినే నిలిచి పోయాడు.

కౌరవ కుమారులు చతురంగ సేనలతో తనపై దండెత్తివచ్చారని వినగానే ద్రుపదుడు తోకతొక్కిన తాచులా మండి పడ్డాడు. తన అపార సేనావాహినితో కౌరవ కుమారుల నెదుర్కొన్నాడు. వారి మీద శరపరంపరలు ప్రయోగించాడు. కౌరవ కుమారు లాశరధాటి కోర్వలేక పలాయన మంత్రం పఠించారు. ఆ కుమారు లావిధంగా పరాజితులై వెనుదిరిగి రాగానే ద్రోణాచార్యుని ముఖంలో విషాదరేఖ లలముకొన్నాయి.

అర్జును డది చూచి వెంటనే ద్రుపదునితో యుద్ధంచెయ్యడానికి బయలుదేరాడు. అచిరకాలంలోనే ద్రుపదుణ్ణి బంధించి తీసుకురాగలనని ప్రతిజ్ఞ చేశాడు.

అర్జునుడు అనతిదూరంలో కనిపించే పాంచాలరాజధానికి బయలుదేరగానే ద్రోణుని హృదయంలో కొంచెం ఊరట కలిగింది.

కాని అర్జునుడైనా ద్రుపదుణ్ణి బంధించి తీసుకురాలేడేమో అన్న సంశయంమాత్రం అతన్ని వేధించడంమానలేదు. ఆడోలాందోళనతో ఆచార్యుని హృదయం అట్టుడికిపోయి నట్టుడికి పోయింది. ద్రుపదుని నామధేయం స్మరించగానే ఆచార్యుని హృదయం అవమానభారంతో కుంగిపోయింది.

ఆ రాజాధముని నిండు పేరోలగంలో తనకుజరిగినమహావమానం అంతా ఆక్షణంలో మళ్లీ అతనికి కన్నులకు కట్టినట్టుగా ప్రత్యక్షమైంది.

ఐశ్వర్యం ఎంతటి సత్పురుషులనైనా కేవలం అంధులుగాను, బధిరులుగాను, మూఢములుగాను మార్చి వెయ్యగలదని అనుకొని ఆచార్యు డుగ్రుడైపోయాడు. ఆ క్షణంలో అతనికి బాల్యంలో అగ్నివేశుని దగ్గర చేసిన ధనుర్విద్యాభ్యాసము, ద్రుపదుని సహాధ్యాయిత్వము, అనంతరం అతని దురహంకారము మొదలైన విషయాలన్నీ ఒక్కమారుగా స్ఫురణకు వచ్చాయి.

3

అగ్నివేశునిదగ్గర ధనుర్వేదం అభ్యసించిన పిమ్మట ఆయన అభ్యనుజ్ఞ స్వీకరించి ద్రోణాచార్యుడు కృపాచార్యుని చెల్లెలు కృపిని వివాహం చేసుకొన్నాడు. తరవాత కొంతకాలానికి వారిద్దరికీ అశ్వత్థామ జన్మించాడు.

ద్రోణాచార్యు డాసమయంలో పాంచాల రాజ్యంలో ఒక అగ్రహారంలో నివసిస్తూ ఏపూటకాపూట గడవక కష్టపడుతున్నాడు. ఆ సమయంలోనే అశ్వత్థామ జన్మించడం జరిగింది.

క్రమంగా కొంతకాలానికి అశ్వత్థామకు రెండేళ్లు నిండాయి. ద్రోణాచార్యుని కిరుగు పొరుగున ఉన్న వారందరు ఏలోటు లేకుండా పాడిపంటలతో హాయిగా కాలక్షేపం చేస్తున్నారు. వారి శిశువులందరు ముప్పొద్దుల గోక్షీరం సేవిస్తూ ఆడుకుంటూంటే అశ్వత్థామ అదిచూచి తనకు కూడా ఆవుపాలు కావాలని మారాం చెయ్యడం మొదలు పెట్టాడు.

ద్రోణుని గృహిణి రెండు మూడు మారులు భర్తతో ఆ విషయం విన్నవించింది. కాని ద్రోణు డేమిచెయ్యగలడు? అతని కాపూట గడవడమే కష్టంగా ఉంది. ఇక ఏమిచెయ్యడానికీ పాలుపోక దారిద్ర్యం వంటి మహాపాపం లేదనుకొని లోలోపలే కించపడుతూ మాట్లాడ కూరుకొన్నాడు.

ఒకనాడు కృపి అతనికి ద్రుపద మహారాజు విషయం జ్ఞాపకంచేసింది. ఆమాటతో అతనికి పెన్నిధి సన్నిధినే ప్రత్యక్షమయినట్లయింది.

ద్రోణుడు, ద్రుపదుడు సహాధ్యాయులై అగ్నివేశ మహర్షివద్ద ధనుర్వేదం యావత్తు సమగ్రంగా అభ్యసించారు. వారిద్దరుఆ రోజుల్లో సాక్షాత్తూ అన్నదమ్ముల్లాగే మసులుకుంటూ అగ్నివేశమహర్షి అపార వాత్సల్యం చూరగొన్నారు.

ద్రుపదు డాగర్భ శ్రీమంతుడు కాడు. అతడు చిన్నప్పటినించీ భరద్వాజ మహర్షి ఆశ్రమంలోనే పెరిగి పెద్దవాడైనాడు. ద్రుపదుడు పాంచాల మహారాజు పృషతుని కుమారుడని వినబడీ వినబడనట్లుగా ఆశ్రమంలోని బ్రహ్మచారులంతా గుసగుసలాడుకొనేవారు. ద్రుపదునికి తల్లిలేదనీ అతడు

పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్య గురించిన్నీ నీవు తెలుసుకొన గోరినట్లయితే ఒక పోస్టుకార్డు పైన నీ కిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీసరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదీ లగాయతు 12 మాసములలోను నీ యొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయముకలుగును. నీ ఉద్యోగం విషయంలో మంచి చెడ్డలు, మార్పులు, ఆరోగ్య విషయము, పరదేశ గమనము. తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభం మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవైనా వున్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపుడు చేయడమగును. వివరములు మా పూచీపైని పంపబడును. మేము పంపిన భోగటా నీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Shree Swamı Satyanarain, Raj Jyotıshı, (WPA) Phagwara. (Pb.)

> "మా మేనమామ కూతురు కళ్లునక్షత్రాల్లాగావుంటాయ్."
> "ఇంకేం, అందకత్తే నన్నమాట."
> "ఏమందమో! మినుకు మినుకుమని చూస్తూ ఉంటుంది"

పృషతునికి మరుదంశంవల్ల జన్మించిన కుమారుడనీ కొంతకాలానికి ద్రోణునికి తెలిసింది. అప్పటినించీ ద్రోణు డతనియెడల ఎంతో సౌహార్దం వ్యక్తీకరిస్తూ ధనుర్వేదాభ్యాసంలో అతనికి చేదోడు వాదోడుగా ఉండేవాడు.

కొంతకాలానికి పాంచాలాధిపతి పృషత మహారాజు కాలధర్మంచెశాడు. ద్రుపదునికి పాంచాల రాజ్యాధికారం సంక్రమించింది. పట్టాభిషేక మహోత్సవంకోసం పాంచాల రాజధానికి కాంపిల్య నగరానికి బయలుదేరే వేళ ద్రుపదుడు ద్రోణాచార్యుని దగ్గర సెలవు తీసుకొన్నాడు.

"ద్రోణా! నేను పాంచాల రాజ్య పట్టాభిషేకార్థమై వెళ్ళిపోతున్నాను. నీవు ధనుర్వేదం సాంగోపాంగంగా అభ్యసించిన బ్రహ్మణ్యుడవు! నాతో సమానంగా మహారాజభోగా లనుభవించడాని కన్నివిధాలా అర్హుడవు! ఎప్పుడైనా అవసరం వచ్చినప్పుడు కాంపిల్య నగరానికి విచ్చేయవలసింది." అని అత్యాదరంతో ఆహ్వానించి వెనువెంటనే కాంపిల్య నగరానికి వెళ్లిపోయాడు.

ద్రోణునికావిషయంఅంతా ఆక్షణంలో జ్ఞాపకంవచ్చింది "అంతటి మహారాజుకదా! అశ్వత్థామ పాలకోసమని చెయ్యిచాచితే నాలుగు గోవులైనా ఇయ్యలేకపోతాడా?"

అనుకున్నాడు వెంటనే కాంపిల్యనగరానికి బయలుదేరి వెళ్లిపోయాడు. కాని ఆనగరానికి వెళ్లినతరవాత అతని కెంతకాలానికీ రాజదర్శనం కాలేదు! ప్రతీహారులదగ్గర మొర పెట్టుకోగా మొర పెట్టుకోగా ఎలాగోఅలాగ కొంతకాలానికి ద్రోణునికిమహారాజదర్శనం లభించింది ద్రోణుడు నిండుపేరోలగంలో అడుగు పెట్టాడు. కాని ద్రుపదు డతన్ని గుర్తించినట్లయినా కనబడలేదు. దానితో ద్రోణాచార్యుని ప్రాణం చచ్చిపోయింది. అయినా ఓరిమివహించి ద్రుపదునికి తన కులగోత్రాలు, అగ్నివేశమహర్షిదగ్గర తాము చేసిన ధనుర్విద్యాభ్యాసము మొదలైన విషయాలన్నీ వరసగా ఏకరువుపెట్టాడు. ఆ మాటలు విని ద్రుపదుడు వెటకారంగా విరగబడి నవ్వాడు:

"వెర్రివాడా? నీకేమైనా మతిభ్రమణంగాని కలిగిందా? పేదబ్రాహ్మణునికీ, ధారుణీశ్వరునికీ మధ్యన స్నేహమేమిటయ్యా! పో! పో!"

అని కసిరివేశాడు ద్రోణుడదివిని పాషాణప్రతిమలా నిర్ఘాంతపోయాడు. మళ్ళీద్రుపదుడందుకున్నాడు:

"కయ్యము, నెయ్యము సమానులకే! దరిద్రులకు, ధనవంతులకు మధ్యన స్నేహమేమిటి?

"అదీగాక రాజులైనవారికి కేవలం ప్రయోజనంవల్లనే శత్రుత్వ మిత్రత్వా లేర్పడుతూవుంటాయి. నీవంటి పేదబ్రాహ్మణునివల్ల మావంటి పృథివీశ్వరులకు ప్రయోజనం ఏమి ఉంది? నీకు, నాకు స్నేహమేమిటయ్యా! తారతమ్యాలు తెలుసుకోకుండా నీ ఇష్టం వచ్చినట్లిలాగ మాట్లాడడమేనా? పో! పో!"

ఆ పరుషభాషణం వినగానే ద్రోణునికి తన పాదాలకింద భూమి పాతాళలోకంలోనికి దిగిపోయినట్లనిపించింది. అతని హృదయంలోని క్రోధాగ్నిజ్వాల నఖశిఖపర్యంతం వ్యాపించింది కాని కేవలం నిరుపేదబ్రాహ్మణు డేమిచెయ్యగలడు?

అటుపిమ్మట ద్రోణు డగ్నిహోత్రం చేత ధరించి, భార్యాపుత్రులతోను, శిష్యగణంతోను కలిసి హస్తినాపురానికి ప్రయాణమై వెళ్ళిపోయాడు.

అదృష్టవశాత్తు నగర సమీపంలోనే అతనికొక మహాద్భాగ్యం కలిసివచ్చింది. ఒక దిగుడు బావిలో పడిపోయిన కందుకం పైకితీసేమార్గం తెలియక కౌరవకుమారులందరు బావినీటిలో తేలుతూన్న కందుకంవైపు చూస్తూ నిలుచున్నారు. ద్రోణుడు ఆ కందుకం పైనొక చిన్నబాణం ప్రయోగించాడు. ఆ బాణంపై ఇంకొక బాణం ప్రయోగించాడు ఆ విధంగా అవలీలగా ఆ కందుకం పైకితీసి కౌరవకుమారుల కందిచ్చాడు.

ఆ కుమారు లాఅద్భుత వృత్తాంతం భీష్మునికి తెలియజేశారు. ద్రోణాచార్యు డాక్షణంనించీ కౌరవ పాండవులకు ధనుర్విద్యాచార్యుడైనాడు.

ఆస్మరణతో ద్రోణునిహృదయంలో ద్రుపదుడు రగిల్చిన పరాభవాగ్నిజ్వాల అలాగే అవిచ్ఛిన్నాగ్నిహోత్రంలా ప్రజ్వలించింది. ద్రుపదుని శరఘాటె కోర్వలేక కౌరవులందరు భయపడి పారిపోయిరావడం చూడగానే ఆ అగ్ని ఒక్కమారుగా భగ్గుమని మండింది. అహోరాత్రాలు కళ్ళలో వత్తులు పెట్టుకుని ద్రోణుడు శిష్యులందరికీ ధనుర్వేదరహస్యా లుపదేశించాడు. కాని అతని పరిశ్రమ అంతా ఆనాడు బూడిదలోపోసిన పన్నీరై పోయింది! ఇక ఆచార్యునికి అభిమతమైన గురు దక్షిణ సమర్పించగలవాడర్జును డొక్కడే! ఆచార్యుని కింకా అతని మీది ఆశ నశించిపోలేదు. అలాగే అర్జునుని పునరాగమనం ఎదురుచూస్తూనిలుచున్నాడు.

౪

ఆచార్యుని కనతిదూరంలో ఒక మహాకలకలం చెలరేగింది. కౌరవ సైనికులందరూ గొంతెత్తి అర్జునుణ్ణి జయజయ ధ్వానాలతో అభినందిస్తున్నారు. ద్రోణు డటువైపు చూశాడు

కొంత సేపటి కర్జునుని రథం ద్రోణుని కల్లంతదూరంలో నిలిచింది. అర్జునుడు ద్రోణునికి సాష్టాంగ నమస్కారం చేశాడు రథానికి వెడరెక్కలు విరిచి కట్టిన ద్రుపదుణ్ణి నిర్దేశించిచూపించి, ఆ గురుదక్షిణ స్వీకరించవలసిందని ప్రార్థించాడు. అసలే ద్రుపదుడా అపజయంతో జీవచ్ఛవమైపోయాడు ఆపైన ద్రోణాచార్యుని చూడగానే అతని ముఖం వివర్ణమై వెలవెలబోయింది. ద్రోణాచార్యునిరోషావేశం చూడగానే కౌరవులందరు ద్రుపదుని కాక్షణంతో ఆయుర్దాయం తీరిపోయిందనే అనుకున్నారు. ఆచార్యు డగ్ని యజ్ఞపశువును సంహరించివేసినట్లు సంహరించి వెయ్యగలడని అనుకున్నారు.

కాని ద్రోణు డటువంటి క్రౌర్యానికి పాల్పడలేదు. అర్జునుడు సమర్పించిన గురుదక్షిణ కెంతో సంతోషించాడు పిమ్మట ద్రుపదుని దగ్గరికి వెళ్ళి నవ్వుతూ చల్లచల్లగా అంటించాడు:

"వీ రెవరు? పాంచాల రాజ్యాధీశ్వరులు ద్రుపదమహారాజులా? పాపం! వీరి కీవిధంగా పట్టుబడిపోవలసినంత దుర్గతి పట్టిందే? ఈ క్షణంలోనైనా వీరికి మహారాజ్య మదాంధకారం తొలగిపోయిందా?"

అని ద్రోణు డతని కింకా దగ్గరికి వెళ్ళిపోయాడు:

"మహారాజా! ఇప్పటికైనా నే నెవరినో మీకు గుర్తుకు వచ్చిందా? కొంచెం కన్నులు తెరిచి చూడండి!"

అని గట్టిగాఎత్తిపొడిచి పిమ్మటద్రుపదుని బంధనాలన్నీ విప్పించివేశాడు. ఆచార్యు డావిధంగా వ్యంగ్యధోరణిలో ప్రసంగిస్తూంటే కౌరవపాండవ కుమారుల కెంతైనా ఆశ్చర్యం వేసింది. ఎండుగడ్డి మంటకు, బ్రాహ్మణ క్రోధానికీ భేదమేమీ లేదనీ ద్రుపదుణ్ణి అంత తేలికగా విడిచిపెట్టడం ఒక్క ఆచార్యునికే తగినదనీ అనుకొన్నారు.

కాని క్షత్రియుని క్రోధంమాత్రం వట్టి గడ్డిమంటకాదు. ద్రుపదుడు తనకు బంధవిముక్తి లభించిన ఉత్తరక్షణంనించీ ఆచార్యుడు చేయించిన అవమానానికి తగిన ప్రతీకారం చెయ్యాలని శపథం చేశాడు. ★